క్లుప్తంగా

ఉరుములు, మెరుపులతో వర్షం

వెలిగండ్ల: మండలంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎంత తీవ్రత ఎక్కువగా ఉంది. మధ్యాహ్నం నుంచి వాతావరణం మారింది. వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

పామూరు: పామూరుతో పాటు మండలంలో పలుచోట్ల ఆదివారం సాయంత్రం నుండి బల మైన ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది. ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు చిమ్మ చీకట్లో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

4న బహిరంగ వేలం

లింగసముద్రం: మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి మందిరం వద్ద కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి విక్రయించుకునేందుకు ఈ నెల 4న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వ హించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా ధరావత్తు చెల్లించాలని పేర్కొన్నారు.

బౌద్ధ మతానికి ప్రత్యేక స్థానం



సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ: ప్రపంచంలోనే బౌద్ధ మతా నికి ప్రత్యేక స్థానం ఉందని, సర్వమాన సమా నత్వమే బౌద్ధయిజం సిద్ధాంతం అని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి గౌతమ బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సభలో పాల్గొన్న వక్తలు బౌద్ధ మతం ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు హరిప్రసాద్ బోధి, నిర్వాహకులు అల్లు వెంకటేశ్వర్లు, నాగసేన బోధి, సంఘజ్యో తి,డాక్టర్ మర్రి ధనుంజయుడు, టి.అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు



సింగరాయకొండ ఆరాధనోత్సవాలలో పాల్గొన్న భక్తులు

సింగరాయకొండ: మండలంలోని శానంపూ డిలో మద్విరాట్ పోతులూరి బ్రహ్మంగారి ఆరా ధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఉపా ధ్యాయుడు ఎస్ సురేంద్రకుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు.

మే డే శుభాకాంక్షలు

కనిగిరి రూరల్: ఎమ్మెల్యే, టీటీడీ పాలకమం డలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ నియోజకవర్గంలోని కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక మహోద్య మంలో వీరులు చేసిన త్యాగాలు, పోరాటా లను స్మరించుకుని జరుపుకునే మే డే ను కారి ్మక వర్గాలంతా ఘనంగా చేసుకోవాలని ఆకాం క్షించారు. వివిధ కార్మిక సంఘాల్లోని కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు చెప్పారు.

192 మద్యం బాటిళ్లు స్వాధీనం

అద్దంకి రూరల్: అక్రమంగా నిల్వ ఉంచిన అక్రమ మద్యం బాటిళ్లను ఆదివారం రాత్రి సంతమాగు లూరు ఎస్సై శివకుమార్ స్వాధీనం చేసుకు న్నారు. ఎస్సై వివరాల మేరకు.. మండలంలోని కొప్పరపాలెం గ్రామంలో సిబ్బందితో కలిసి తనిఖీ చేసి అక్రమంగా నిల్వ 192 బాటిళ్లు, నిం దుతుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని 8వ సచివాలయం 19, 13 వ వార్డుల్లో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు నీటి సమస్య, డ్రైనేజీ కాలువలు, రోడ్లు, విద్యుత్ స్తం భాల ఏర్పాటు, పారిశుధ్య సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బుర్రా తక్షణ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధి కారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో సైతం ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి రాష్ట్ర ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. పార్టీలక తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఆసరా పథకంతో రూ.2 లక్షల కోట్లు, వసతి దీవెన పథకం కింద రూ.912 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ చేశారన్నారు. రూ.136 కోట్లతో కనిగిరి సమగ్ర మంచినీటి పథకం పనులు జరుగుతున్నాయని, ఆ పథకంతో ఏడాదిలోపు ప్రతి ఇంటికీ సాగర్ నీరు అందిస్తామన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమ స్యలు తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందజేశారు. తొలుత కౌన్సిలర్లు ఎస్కే కరీమున్నీసా ఖాశింసా, సయ్యద్ రిజ్వాన ఖాలక్, ఖాశిం సాహెబ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజామొహిద్దీన్ ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమీక్షించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్య రావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏపీ ఎంసీ సభ్యులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, మన్సూర్, ప్యారీజా న్, టీ సుజాత, సీహెచ్ సాల్మన్, కోఆప్షన్ సభ్యులు అబ్రహం లింకన్, చింతం శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కంటు గురవయ్య, జానీ, జిలాని, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, టౌన్ సచి వాలయ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, మీరావలి, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దాసరి మురళి, దేవకి సత్యావతి, దేవరాజ్, దేవకి రాజీవ్, పీ అరుణోధర్, పులి శ్రీను, రామనబోయిన శ్రీనివాసులు, చొప్పరపు తిరుపతయ్య, షఫీ ఆజాద్, సీహెచ్ కిషోర్, నక్కా రామకృష్ణ, నాగూర్‌బీ, భారతీ, డీలర్ ఖాజా, పండ్ల ఖాదర్, బాదం సత్యం, ప్లాట్ల ఖాద్రు, మాజీ వార్డు సభ్యుడు ఎస్డీ రసూల్, మాజీ అంజు మన్ కమిటీ అధ్యక్షుడు ఎస్కే లతీఫ్, అద్దంకి రంగ బాబు, చిన రంగబాబు, కొండలరావు, రామా రావు, ఎల్ఐసీ నారాయణ, గ్యాస్ సందాని, షబ్బీర్, పెన్నా వెంకటేశ్వర్లు, మున్నా, చెన్నా సుబ్రహ్మణ్యం, దేవకి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



కాకర్లలో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న వరికూటి

మర్రిపూడి: అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని, ఆ ప్రకారం అహర్నిశలు కృషి చేస్తు న్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరి కూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని కాకర్ల పంచాయతీ శివరాయునిపేటలో ఆదివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో వరికూటి పాల్గొన్నారు. వర్షం సైతం లెక్కచే యకుండా వరికూటి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కూటి మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో 80 వేలకు వరకు గృహాలు తిరగ్గా సాంకేతిక కారణాల వలన చాలా తక్కువ మంది మాత్రమే పేదలు అర్హత ఉండి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథ కాలు రాని వారిని గుర్తించి వారికి లబ్ధిని చేకూర్చ డమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నియమిం చిన జన్మభూమి కమిటీలతో అర్హత ఉన్నా, లేక పోయినా తమకు ఇష్టం ఉన్నవారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందించారని విమర్శించారు. కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హతే ప్రామాణికం గా అందరికీ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలతో పాటు ఆ ప్రాంతంలోని ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరిస్తు న్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోగ సముద్రం విజయభాస్కరరెడ్డి, దద్దాల మల్లికార్జున, మొల్లల శివరామిరెడ్డి, సర్పంచ్ శివన్నారాయణ, వి.మల్లికార్జునరెడ్డి, మొల్లల రామిరెడ్డి, ఎం వెంగళ రెడ్డి, అలికేపల్లి వెంకటరెడ్డి, యు కిరణ్, పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షిక వేడుకలు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

పామూరు: మండలంలోని నర్రమారెళ్ల ప్రభుత్వ ప్రాథ మికోన్నత పాఠశాల వార్షిక వేడుకలు ఆదివారం సాయంత్రం పాఠశాల హెచ్ఎం షేక్.మహబూబ్‌బా షా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరధరా మయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన దిశగా విద్యాభ్యాసం సాగిం చాలన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గుం టుపల్లె చెంచురామయ్య, బసవయ్యలు పాఠశాలకు రెండు కంప్యూటర్లు అందజేశారు. విద్యార్థులు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అలరించాయి. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ గంధం సుధ, పీయంసీ చైర్మన్ గంధం బేబి, డి.వెంకటేశ్వర్లు, తోట రమేష్, శివప్రసాదాచారి, ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంకితభావంతో విద్యనభ్యసించాలి



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పామూరు: విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్య సించి ఉన్నతస్థానం సాధించాలని మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల హెచ్ఎం కె.సుబ్బారెడ్డి అన్నారు. ఇంటర్ ఫలితాల్లో 986 మార్కులు సాధించిన రామగిరి సిద్ధాభిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థిని ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చావా శ్రీనివా సులు, సుభాషిణి, నాగలక్ష్మి, పిచ్చయ్య, బాషా, సుబ్బరాజు, కోటేశ్వరరావు, మాలకొండయ్య, పద్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- మరొకరి పరిస్థితి విషమం

కనిగిరి రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన ఆదివారం రాత్రి కనిగిరిలోని కొత్తూరు సమీపంలో జరిగింది. అందిన సమాచారం మేరకు..కొత్తూరులో నివాసం ఉండే మడతల వెం కటేశ్వరరెడ్డి, కొండా తిరుపతిరెడ్డిలు అత్తగారి ఊరు లింగారెడ్డిపల్లి కొత్తపల్లిలో జరిగే ఆరాధనోత్సవం లో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పెరుగు తరుగు పడటంతో కనిగిరికి వచ్చి తీసుకుని వెళ్తున్నారు. మార్గమధ్యంలో కొత్తూరు జంక్షన్ సమీపంలో లారీ ప్రమాదానికి గురై ఎం వెంకటేశ్వరరెడ్డి(47) అక్కడికక్కడే మృతి చెం దాడు. కొండ తిరుపతిరెడ్డి తీవ్ర గాయాల య్యాయి. ఘటన విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, మాజీ ఎంపీటీసీ మందాది కృష్ణారెడ్డి ఘటన స్థలానికి వెళ్లారు. క్షతగాత్రుడు తిరుపతిరెడ్డి పరిస్థితి విష మంగా ఉండటంతో స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించి ఒంగోలుకు తరలించారు. మృ తుడు వెంకటేశ్వరరెడ్డికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ఇంటర్‌లో బిట్రగుంట విద్యార్థుల ప్రతిభ

- కేజీబీవీల్లో 936 మార్కులతో జిల్లాలో మొదటిస్థానం
- జిల్లాలో 69.44 ఉత్తీర్ణతా శాతంతో కేజీబీవీల్లో మొదటిస్థానం



కారాని సిఫోరా అర్రిబోయిన నవ్య వెంకట లావణ్య

జరుగుమల్లి(సింగరాయకొండ): జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల్లో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట పాఠశాల అత్యధికంగా 936 మార్కులు సాధించ డంతో పాటు 69.44 ఉత్తీర్ణతా శాతంలో కూడా జిల్లాలో మొదటిస్థానం సాధించింది. జిల్లాలో 28 కేజీబీవీ పాఠశాలలు ఉండగా కె.బిట్రగుంట పాఠ శాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం 36 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరుకాగా 25 మంది ఉత్తీ ర్ణత సాధించారు. వీరిలో కారాని సిఫోరా 936 మార్కులు, అర్రిబోయిన నవ్య 930 మార్కులు, మాదాల వెంకట లావణ్య 919 మార్కులు సాధిం చారు. వీరితో మరి కొంతమంది 800 పైగా మార్కులు సాధించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినులను పాఠశాల ఎస్‌ఓ స్రవంతి, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందిం చారు.

ఘనంగా బ్రహ్మంగారి తిరునాళ్ల



పూజలందుకుంటున్న వీర బ్రహ్మేంద్ర స్వామి



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పట్టణంలోని చింతలపాలెంలో మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్ల మహోత్సం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. తిరునాళ్ల మహోత్సవంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ రామనబోయిన శ్రీను, ఫైర్ అధికారి రేగలగడ్డ బాలకృష్ణా ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. అనంతరం ఆలయ కమిటీ, స్థానిక నాయకులు రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, నల్లబాల రత్తమ్మ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, నక్కా రామకృష్ణా, ఎమ్మెస్ శ్రీను, ఫల్గుణారెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, పెన్నా పెద నాగయ్య, కొలగాని సుబ్బయ్య, టీ శ్రీనివాసులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, ఏపీ ఎంసీ సభ్యులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, రసూల్, యోగిరెడ్డి, చల్లా కృ ష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



నారాయిపల్లిలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధి నారాయిపల్లి, కిచ్చంపల్లి గ్రామాలో ఆదివారం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. నారాయిప ల్లిలో అర్చకుల వేదమంత్రాల నడుమ స్వామి కల్యాణాన్ని ఏబీఆర్ ఇంజినీరింగ్ కళాశాల నిర్వాహ కులు సానికొమ్ము మురళి ప్రసన్న దంపతులతో కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, బీసీ సెల్ మండల నాయకులు కేతిబోయిన వెంకట కాశయ్య, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎంపీ టీసీ టి.తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల బలోపేతానికి కృషి



ఐసీడీఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వరికూటి

టంగుటూరు: నాడు–నేడుతో అంగన్‌వాడీ కేంద్రా లకు నూతన భవనాలు నిర్మించి వాటి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైఎస్సార్ సీపీ నియోజ కవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. స్థానిక కొండపి రోడ్డులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు నూతన కార్యాలయాన్ని ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చిన్నారులు, బాలిం తలకు పౌష్టికాహారం కేంద్రాల ద్వారా క్రమం తప్ప కుండా అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరె క్టర్ పుట్టా వెంకట్రావు, వైఎస్సార్ టీఎఫ్ నాయ కులు సూదనగుంట వెంకటస్వామి, తన్నీరు చిన్నవీ రనారాయణ, వాకా బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, మన్నం వెంకయ్య, కొమ్ము బుజ్జి, దుగ్గిరాల పేర్రాజు, ఐసీడీఎస్ సీడీపీఓ మల్లీ శ్వరి, సూపర్‌వైజర్లు సైదాబి, భారతి, సత్యవతి, నాగలక్ష్మి, రజివాన, రమాదేవి, విజయ, సిబ్బంది పాల్గొన్నారు.


వల్లూరమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



వల్లూరులో ప్రత్యేక అలంకరణలో వల్లూరమ్మతల్లి, భక్తులు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆల యానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం కావడంతో భక్తులు భారీగా ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి అర్చకులు అభిషే కాలు, కుంకుమపూజ, గోత్రనామార్చనలు పూజలు చేశారు. వల్లూరమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివా సులు, ఆలయ ఈఓ రమేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి



కనిగిరిలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



కలశాలతో మహిళల ఊరేగింపు



పామూరులో కలశాలతో ఉత్సవంగా వస్తున్న ఆర్యవైశ్య మహిళలు

కనిగిరి రూరల్: వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు కనిగిరిలో వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు అజయ్‌కుమార్ శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిం చారు. ఉదయం సాయిబాబా దేవస్థానం వద్ద నుంచి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వరకు 308 మంది మహిళలు కలశాలతో పట్టణ పురవీధుల్లో ప్రత్యేక పల్లకిపై అమ్మ వారిని ఊరేగించారు. 108 హారతుల కార్య క్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. అమ్మవారికి వాసవీ సత్ర సముదా యాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, లలిత కుమారి దంపతులచే పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి పసుపు కుంకుమలు, అమ్మవారి శేష వస్త్రం, జాకెట్ అందచేశారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ దేవకి సత్యావతి, కనమర్ల పుడి లక్ష్మీ మోహన్, చెక్కా లతా, కోటా సుధారాణి, రాచపుడి లక్ష్మమ్మ, ధనలక్ష్మి, అచ్యుత ఓం లక్ష్మీ, ఆలయ కమిటీ అధ్య క్షుడు దేవకి శ్రీనివాసులు, కొలిపర్తి వెంకట స్వామి, బచ్చు రమేష్, టంగుటూరి గోవిం దరావు, శ్రీరామ కృష్ణా, సాయిబాబా దేవ స్థాన కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పామూరు: వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆది వారం ఉదయం స్థానిక రమాసమేత వీరవెం కట సత్యనారాయణస్వామి దేవస్థానం వద్ద నుండి కన్యకాపరమేశ్వరీదేవి ఆలయం వరకు ఆర్యవైశ్య మహిళలు కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. సాయంత్ర వాసవీ మాత ఉత్సవమూర్తికి పూలంగిసేవ నిర్వహిం చి అంతరాలంలో రథోత్సవం నిర్వహించగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు. దేవస్థాన చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు, గౌరవాధ్య క్షుడు విశ్వనాథుని మణికంఠ సత్యనా రాయణ, గోష్ఠ రామారావు, దరిశి సత్యనా రాయణ పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని మర్లపాడులో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం అన్నదానం ఏర్పాటు చేశారు. జయవ రపు సుబ్బారావు, ఇడుపులపాటి శ్రీనివా సరావు, జలదంకి కృష్ణారావు పాల్గొన్నారు.

గుడ్లూరు: స్థానిక మెయిన్ బజారులో ఉన్న రామమందిరంలో వాసవీ అమ్మవారి జయంతిని వాసవీ సిస్టర్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. అమ్మవారిని పట్టువస్త్రాలతో, పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.